JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । మంగళవారం 12-05-2026
Medchal - Malkajgiri । Tuesday 12-05-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 345
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 345 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com






## తెలంగాణ విద్యార్థులకు శుభవార్త

### 9 వస్తువులతో విద్యా కిట్లు.. రూ.1100 కోట్లతో..!

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలోని స్కూల్ విద్యార్థులకు రేవంత్ రెడ్డి సర్కార్ శుభవార్త అందించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి స్టూడెంట్స్‌కు విద్యా కిట్లు అందించనున్నట్లు తెలిపింది. 9 వస్తువులతో విద్యా కిట్లను పంపిణీ చేయనున్నట్లు సమాచారం. ఇక ఈ విద్యా కిట్ల పథకం కోసం రూ.1100 కోట్లు ఖర్చు చేయనున్నట్లు సర్కార్ వెల్లడించింది. ఇక విద్యా కమిషన్ సూచనలతోనే సరికొత్త విద్యా విధానాన్ని తీసుకొస్తున్నట్లు రేవంత్ రెడ్డి తాజాగా ప్రకటించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం విద్యా వారోత్సవాలు నిర్వహిస్తుండగా.. తాజాగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి.. మాట్లాడారు. చదువు ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని.. అందుకే తెలంగాణ విద్యా శాఖను మంత్రులకు కేటాయించకుండా తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అదే సమయంలో చదువును మధ్యలో ఆపేయకుండా ఉండేందుకు.. పాఠశాల, కాలేజీ విద్యను అనుసంధానం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలోనే జూన్‌లో ప్రారంభం కానున్న విద్యా సంవత్సరం నుంచి.. ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు 9 వస్తువులతో కూడిన విద్యా కిట్లను పంపిణీ చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ విద్యా కిట్ల కోసం రూ.1100 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. అదే సమయంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి మధ్యాహ్న భోజనంతో

...మిగతాది 2 లో

## బండి భగీరథ్ పోక్సో కేసు

### ఈ కేసుపై స్పందించిన డీసీపీ రితిరాజ్
### నిందితుడిని కచ్చితంగా పట్టుకుంటామన్న సిట్ చీఫ్
### బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందని వెల్లడి




**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలో సంచలనం రేపిన బండి భగీరథ్ పోక్సో కేసులో.. సిట్ విచారణకు దిగింది. ఇప్పటికే ఒకసారి బాధితురాలి కుటుంబం నుంచి వివరాలు సేకరించగా.. మరోసారి స్టేట్‌మెంట్ రికార్డు చేస్తున్నారు. మరోవైపు.. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్ ఆచూకీ తెలియలేదని.. కచ్చితంగా అతడిని పట్టుకుంటామని సిట్ చీఫ్ రితిరాజ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసులో విచారణ వేగం అందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో డీజీపీ సీవీ ఆనంద్.. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ నేతృత్వంలో ఏర్పాటైన సిట్.. ఈ కేసులో దర్యాప్తు జరుపుతోంది. ఈ క్రమంలోనే తాజాగా సిట్ చీఫ్‌గా ఉన్న రితిరాజ్.. ఇవాళ పేట్ బషీరాబాద్ ఏసీపీ, ఇన్‌స్పెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఉన్న వివరాలను తాను చదివానని.. మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో 684/2026 నంబర్ ఎఫ్ఐఆర్ నమోదైనట్లు చెప్పారు.

...మిగతాది 2 లో



## ఔట్ సోర్స్ ఉద్యోగులకు ఎంపి ఈటల మద్దతు

**జయభేరి, హైదరాబాద్ :**

అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆర్థిక శాఖ కిందకు వస్తారు. వీరి సమస్యలు అన్నీ నాకు అవగాహన ఉన్నాయి. మీరు పెట్టిన అన్ని డిమాండ్స్ కూడా అమలుచేయగలిగినవే. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల దగ్గర 18% సర్వీస్ టాక్స్ వసూలు చేయడం దారుణం. ఇది న్యాయం కాదు. వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. ప్రభుత్వమే దోపిడీ చేస్తే ఎలా అని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఎంపి సోమవారం నాడు తెలంగాణ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల

...మిగతాది 2 లో

## నా ప్రాణ స్నేహితుడా..

- వైరల్ గా మారుతున్న అషురెడ్డి పోస్ట్



**జయభేరి, హైదరాబాద్, మే 11 :**

బిగ్ బాస్ ఫేం, నటి అషు రెడ్డి ఎమోషనల్ పోస్ట్ చేశారు. టాలీవుడ్ యంగ్ హీరో భరత్ కాంత్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన బెస్ట్ ఫ్రెండ్ను కోల్పోయానని చెబుతూ

...మిగతాది 2 లో

## పోలవరం ప్రాజెక్టులో కీలకమైన అంశాలను పరిష్కరించాలని విజ్ఞప్తి

### కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ



**జయభేరి, న్యూఢిల్లీ :**

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం నాడు సమావేశమయ్యారు. పోలవరం ప్రాజెక్టులో కీలకమైన అంశాలను పరిష్కరించాలని కోరుతూ సీఆర్ పాటిల్ కు విజ్ఞప్తి చేసారు. ఓడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో ప్రజాభిప్రాయ సేకరణ పెండింగ్లో ఉందన్న కారణంతో 2011లో ఇచ్చిన స్టాప్ వర్క్ ఆర్డర్ ఉత్తర్వులను శాశ్వతంగా ఉపసంహరించుకోవాలని కేంద్ర జలశక్తి మంత్రిని కోరారు. దీని వల్ల పోలవరం ప్రాజెక్టు పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా చేపట్టేందుకు వీలవుతుందని స్పష్టం చేసారు. సాగునీటి అవసరాల దృష్ట్యా మొదట నిర్ణయించిన దానికంటే కుడి, ఎడమ కాలువల సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కులకు పెంచినట్టు వివరించారు. ప్రస్తుతం కుడి కాలువ 95 శాతం మేర ఎడమ కాలువ పనులు 78 శాతం మేర పూర్తి అయినట్టు లేఖలో వెల్లడించారుఏ. కాలువల సామర్థ్యం పెంచిన మేరకు నిధులను రీఎంబర్స్ చేయాలని జలశక్తి శాఖ మంత్రికి విజ్ఞప్తి చేసారు. ప్రాజెక్టు తదుపరి పనులకు సంబంధించి

...మిగతాది 2 లో

## మాటల గారడి.. నరేంద్ర మోడీ...

- ధర్మం కోసం దేశం కోసం అన్న సూత్రం డైలాగులపై పరిమితం
- గీ తోపదేశం చేస్తారు గాని ఆ... గీతను వీళ్ళు పాటించరు
- స్టేజీపై మొసలి కన్నీరు పెట్టుకున్న మహానటుడు కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్
- తన కొడుకు చేసిన నిర్వాకానికి అటు మంత్రి పదవి ఇటు కొడుకు రెండు ఊడిపోయే ప్రమాదం



2 లో



## బడి పేరుతో గుడిని కూల్చిన రేవంత్

### లంక బిందెల వేటలో 24 అడుగుల తవ్వకాలు

- గుప్త నిధుల కోసమే అర్ధరాత్రి కాకతీయుల నాటి చారిత్రక శివాలయం కూల్చివేత
- ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల టెండర్లలో 500 కోట్ల భారీ కుంభ కోణం.. అన్నీ ఎక్సెస్ టెండర్లే.
- అశోక్ నగర్లో ధ్వంసమైన మట్టికోట శివాలయాన్ని పరిశీలించిన మాజీ మంత్రి హరీశ్ రావు.

**జయభేరి, వరంగల్ :**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంసం చేసిన 800 ఏళ్ల చరిత్ర గల కాకతీయుల నాటి మట్టికోట శివాలయాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. కూల్చివేతకు గురైన ఆలయ ప్రాంగణంలో స్థానికులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శివాలయ సందర్శన అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలనలో బడులు ఆగమే కాదు.. ఏకంగా గుడుల విధ్వంసం కూడా జరుగుతోంది. ఆనాడు కేసీఆర్ మన ఊరుమన బడి పెడితే రేవంత్ రెడ్డి దాన్ని అర్థాంతరంగా నిలిపేశారు. రేవంత్ రెడ్డి పుణ్యమా అని ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## బండి భగీరథ్ పోక్సో కేసు

ఈ కేసులో ఇప్పటివరకు ఏమేం జరిగాయి అనేది పరిశీలించామని.. రేపు కూడా ఈ ప్రక్రియ కొనసాగుతుందని డీసీపీ రితిరాజ్ వెల్లడించారు. పోక్సో కేసులో చట్టం ప్రకారం ఏమేం కేసులు చేయాలి, ఎలాంటి ఆధారాలు సేకరించాలి అనేది చూస్తామని తెలిపారు. ఈ కేసులో నేరం రుజువు అయితే.. కచ్చితంగా నిందితుడిని అరెస్ట్ చేస్తామని స్పష్టం చేశారు. ఈ బండి భగీరథ్ పోక్సో కేసుకు సంబంధించిన దర్యాప్తుకు కార్యాచరణ రెడీ చేశామన్న డీసీపీ రితిరాజ్.. ఇప్పటికే బాధితురాలి స్టేట్ మెంట్ రికార్డ్ చేశామని చెప్పారు. మరిన్ని వివరాల కోసం మరోసారి ఆమె స్టేట్ మెంట్ రికార్డు చేస్తామని స్పష్టం చేశారు. చట్టప్రకారం ఇప్పటికే ఈ కేసుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించామని.. ఫోన్ కాల్ డేటా, టెక్నికల్ ఆధారాలను సేకరించాల్సి ఉందని తెలిపారు. వీలైనంత వేగంగా కేసును దర్యాప్తు చేసి.. బాధితురాలికి న్యాయం చేస్తామని డీసీపీ రితిరాజ్ వెల్లడించారు. అదే సమయంలో ఈ కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్ ఇప్పటివరకు దొరకలేదని.. తప్పకుండా పట్టుకుంటామని స్పష్టం చేశారు. బాధితురాలికి న్యాయం చేయాల్సిన బాధ్యత తమపై ఉందని తెలిపారు. మరోవైపు.. బండి భగీరథ్‌పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మహిళా విభాగం డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే సైబరాబాద్ కమిషనరేట్ ముందు బీఆర్ఎస్ మహిళా విభాగం నిరసనలు చేపట్టింది. ఈ క్రమంలోనే సైబరాబాద్ కమిషనర్ రమేష్ రెడ్డికి బీఆర్ఎస్ మహిళ నేతలు వినతిపత్రం అందించారు. బండి భగీరథ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పోక్సో కేసులో బండి భగీరథ్‌ను అరెస్ట్ చేసి బాలికకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ విద్యార్థులకు శుభవార్త

పాటు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా అందిస్తామని చెప్పారు. విద్యార్థులకు బలవర్ధకమైన పాలు, రాగి జావ వంటి పోషకాహారాలను అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రస్తుతం విద్యారంగంలో సమూల మార్పులు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ మనం మాత్రం ఇంకా పాతకాలం సిలబస్‌నే చదువుకుంటున్నామని పేర్కొన్నారు. టెన్ ప్లస్ టూ (10+2) విధానం తెలంగాణలో లేకపోవడం వల్లే పదో తరగతి తర్వాత డ్రాపౌట్లు పెరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అంటూ కులానికి ఒక రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేశారని.. అలా చేయడం వల్ల కులవివక్ష పెరుగుతుందని గ్రహించినట్లు చెప్పారు. విద్యార్థుల మధ్య కులవివక్ష లేకుండా చూసేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు స్పష్టం చేశారు. దేశ భవిష్యత్‌ను నిర్మించే వేదికలుగా ప్రభుత్వ పాఠశాలలు మారాలని తెలిపారు. తెలంగాణలో విద్యా సంస్కరణల్లో భాగంగా నర్సరీ నుంచి 12వ తరగతి వరకు.. విద్యా కమిషన్ సూచనలతో సరికొత్త విధానాన్ని తెస్తున్నట్లు ప్రకటించారు. ప్రైవేట్ స్కూళ్లలో 38 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే.. ప్రభుత్వ స్కూళ్లలో మాత్రం 19 లక్షల మందే చదవడంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో విద్యాశాఖకు నిధులను క్రమంగా 15 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ఇక రాష్ట్రంలో ఉన్న టీచర్లకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ విద్యా విధానాలపై అవగాహన కల్పించేందుకు వారిని విదేశాలకు పంపిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 25 మంది టీచర్లను ఫిన్లాండ్‌కు పంపించామని.. త్వరలో జపాన్, వియత్నాం, సింగపూర్ దేశాలకు మరికొందరిని పంపిస్తామని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 500 మంది టీచర్లను విదేశాలకు పంపించేలా ప్రణాళికలు రెడీ చేయాలని ఆదేశించారు. ఇక రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకుందని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 11000 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి.. తక్కువ సమయంలో ఖాళీలను భర్తీ చేసిన ఏకైక ప్రభుత్వం తమదేనని తేల్చి చెప్పారు. 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 22 వేల మంది టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చినట్లు గుర్తు చేశారు.

## బడి పేరుతో గుడిని కూల్చిన రేవంత్

సంఖ్య తగ్గిపోతోంది. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి వంద శాతం రుణమాఫీ చేయకుండా మాట తప్పిన భారతదేశ తొలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆయనకు దేవుడంటే భయం లేదు, భక్తీ లేదు. కేసీఆర్ యాదాద్రి లాంటి మహా పుణ్యక్షేత్రాలను నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం హైడ్రా పేరుతో పేదల ఇండ్లు, మసీదులు, చర్చిలు, ఇప్పుడు ఏకంగా గుడులు కూలగొడుతున్నాడు. విశాఖ పీఠం కూలుస్తా అని మొన్న అధికారులను పంపాడు. సీఎం అయిన కొత్తలో సెక్రటేరియట్ కు పోతే లంక బిందెలు దొరుకుతాయనుకున్నా అని రేవంత్ రెడ్డి అన్నాడు. ఆయన అనుయాయులతో కలిసి నిజాం భవనాల చుట్టూ గుప్త నిధుల కోసం బాగానే వెతికాడు. అక్కడ దొరకకపోయే సరికి ఇప్పుడు కాకతీయుల గుడుల మీద పడ్డాడు. అశోక్ నగర్ లో కాకతీయ గణపతి దేవుడు నిర్మించిన 800 ఏళ్ల నాటి అద్భుతమైన శివాలయాన్ని ఉద్దేశపూర్వకంగా కూల్చేశారు. ఆలయ రక్షణ కోసం ఉన్న అతిపెద్ద మట్టి ఆనకట్టను తొలుచుకుంటూ వెళ్లి మరీ గర్భగుడిని ధ్వంసం చేశారు. రాత్రి 12 నుంచి 1 గంట మధ్య, చీకట్లో గర్భగుడి కింద ఏకంగా 24 అడుగుల లోతు భారీ గుంత తవ్వారు. స్కూల్ కట్టే పనైతే పగలు చేయొచ్చు కదా? అర్ధరాత్రి ఎందుకు తవ్వారు? గుప్త నిధుల వేటలో రేవంత్ రెడ్డి డైరెక్షన్ లోనే ఈ కుట్ర జరిగింది. ఇది గుప్త నిధుల కోసం జరిగిన తవ్వకమే అని పురావస్తు శాఖ జిల్లా అధికారి బుజ్జి ఈ నెల 7వ తేదీన కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారని అన్నారు.
ఆర్కియాలజీ అధికారి కంప్లైంట్ ఇచ్చినా ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ కాలేదు, మిషనరీ సీజ్ చేయలేదు, ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు. అంటే దీని వెనుక రాష్ట్రప్రభుత్వ పెద్దల హస్తం ఉందన్నది స్పష్టం. బీఆర్ఎస్ హయాంలో ధరణిలో ఇది దేవాలయ భూమి గా ఉంటే.. కాంగ్రెస్ రాగానే భూభారతిలో రాత్రికి రాత్రే ప్రభుత్వ భూమిగా ఎట్లా మారిందని అన్నారు. స్కూల్ కట్టడానికి చుట్టూ కావలసినంత స్థలం ఉంది. అసలు ఈ నియోజకవర్గంలో వేరే చోట జీవో వచ్చిన స్కూల్ ను ఇక్కడికి ఎందుకు మార్చారు. గుడి ఉన్నకాడ బడి కట్టొచ్చు, కానీ పోయిపోయి గుడినే కూలగొట్టడం ఎందుకు. పురావస్తు శాఖ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, బాధ్యులను అరెస్ట్ చేసి మిషనరీని సీజ్ చేయాలి. యుద్ధప్రాతిపదికన ఈ చారిత్రక శివాలయాన్ని పునరుద్ధరించాలి. 958 చట్టం ప్రకారం వందేళ్లు దాటిన కట్టడాలు ఆర్కియాలజీ పరిధిలోకి వస్తాయి కాబట్టి, ఈ స్థలాన్ని తక్షణమే పురావస్తు శాఖకు అప్పగించాలి. అర్ధరాత్రి తవ్వకాల్లో బయటపడ్డ గుప్త నిధులు, లంక బిందెలు ఏ ప్రభుత్వ పెద్దల ఇళ్లకు పోయాయో సమగ్ర విచారణ జరగాలి. సీవీసీకి, విజిలెన్స్ కు సైతం ఫిర్యాదు చేస్తామని అన్నారు. నర్సంపేట ప్యాకేజ్ 8 కింద 136 కోట్లకు టెండర్ ఉంటే అది 142 కోట్లకు (4.86% ఎక్సెస్) ఇచ్చారు. తమకు అనుకూలంగా ఉండేందుకు ఒక రిటైర్డ్ అధికారిని చీఫ్ ఇంజనీర్ గా పెట్టుకుని ఈ 500 కోట్ల దోపిడీకి తెరతీశారు. కాంట్రాక్టర్లు నా మనుషులైతే టెండర్లు రద్దు చేయి. టెండర్లు దక్కించుకున్న వాళ్లు హరీశ్ రావు మనుషులే అని రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నాడు. వాళ్లు నా మనుషులే అయితే వెంటనే ఆ టెండర్లను రద్దు చేయి..నేనే కదా రద్దు చేయమని డిమాండ్ చేస్తున్నదని అన్నారు.

## ఏ3 అరెస్ట్

✍ జయభేరి, రాజమండ్రి,మే 11 :

దళిత యువకుడు, ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్షులను బెదిరించిన వ్యవహారంలో పోలీసులు మరో ఇద్దరు నిందితులు కడియాల చిన్నబాబు(A2), కడియాల సతీశ్(A3)లను అరెస్టు చేశారు. హైదరాబాద్లో తలదాచుకున్న వీరిని పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు అనంతబాబు ఆదేశాలతో చిన్నబాబే సాక్షులను బంధించి, ప్రలోభాలకు గురిచేసి బెదిరించినట్లు పోలీసులు గుర్తించారు.ఎమ్మెల్సీ అనంతబాబు జైలు నుంచే చిన్నబాబు ఫోన్కు వీడియో కాల్ చేసి సాక్షులను బెదిరించినట్లు సమాచారం. మాజీ మంత్రి కన్నబాబుకు సన్నిహితుడైన చిన్నబాబును విచారిస్తే, సాక్షుల కొనుగోలుకు ఉపయోగించిన నిధుల మూలాలు, ఆర్థిక లావాదేవీల వివరాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు. ఈ అరెస్టుతో కేసు దర్యాప్తులో కీలక పురోగతి లభించింది.

# మాటల గారడి.. నరేంద్ర మోడీ...

- ధర్మం కోసం దేశం కోసం అన్న సూత్రం డైలాగులపై పరిమితం..
- క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న బిజెపి పార్టీ పూర్తిగా గీత దాటుతోంది...
- గీ తోపదేశం చేస్తారు గాని ఆ... గీతను వీళ్ళు పాటించరు...
- స్టేజీపై మొసలి కన్నీరు పెట్టుకున్న మహానటుడు కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్...
- తన కొడుకు చేసిన నిర్వాకానికి అటు మంత్రి పదవి ఇటు కొడుకు రెండు ఊడిపోయే ప్రమాదం...

✍ జయభేరి, హైదరాబాద్ :





✍ కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ తన కొడుకు వ్యవహారంలో పూర్తిగా రాజకీయ జీవితం సమాధి అవుతున్న తరుణంలో హైదరాబాదులో నరేంద్ర మోడీ మీటింగ్ ఏర్పాటు చేయడం కక్కలేక మింగలేక నరకం అనుభవించినట్లు అయింది సహాయక మంత్రి బండి సంజయ్ కి.. ఏం చేస్తాం... అన్నా మోడీ దేవుడు అన్న, మన కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తున్న డు అన్న... ఆయన అనే డైలాగులు మాత్రమే కానీ తెలంగాణకు నిరుద్యోగులకు ఆర్థిక భారం గుదిబండగా మారిపోయిన తీరు మాత్రం బండి సంజయ్ మాట్లాడడు... ఇప్పుడు రాజకీయ జీవితం పూర్తిగా సమాధి అవుతుందన్న నిరాశ నిస్పృహలు బండి సంజయ్ మోహంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. బిజెపి పార్టీ మరి అలాంటి మంత్రులను నాయకులను పార్టీ క్రమశిక్షణ తప్పిన వాళ్లను సంకలో పెట్టుకుని మోస్తుందో లేదంటే బహిష్కరిస్తుందో చూడాల్సిందే...

**నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన మాటలను ఒక్కసారి మనం పరిశీలిస్తే నిరుద్యోగులకు పెద్దగా ఒరిగిందేమీ లేదనేది అర్థమవుతుంది. తెలంగాణ పర్యటనలో ప్రధాన మంత్రి మాట్లాడిన మాటలను ఒక్కసారి మనం విశ్లేషించుకుంటే... తెలంగాణ అభివృద్ధికి సుమారు ₹9,400 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించారు, శంకుస్థాపనలు చేశారు. హదారులు, రైల్వేలు, పారిశ్రామిక రంగం, టెక్స్టైల్ పార్కులు, ఆరోగ్య రంగంపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ, కనెక్టివిటీ పెంపుతో పెట్టుబడులు మరింత పెరుగుతాయని చెప్పారు. పశ్చిమ ఆసియా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా రవాణా, కార్‌పూలింగ్, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించారు. అవసరం లేని విదేశీ ప్రయాణాలు తగ్గించాలని, దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. "మేక్ ఇన్ ఇండియా" ఉత్పత్తులను కొనాలని, స్వదేశీ వస్తువులకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ ప్రజల కలలను నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా పని చేస్తుందని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టుల క్లియరెన్స్ విజ్ఞప్తికి స్పందిస్తూ, కేంద్రం-రాష్ట్రం కలిసి పనిచేస్తే ఇంకా వేగంగా అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్యానించారు. "ప్రాజెక్టులకు కేంద్రం క్లియరెన్స్ ఇవ్వాలి" అన్న వ్యాఖ్యకు స్పందిస్తూ, సరదా రాజకీయ శైలిలో "మీరు మాతో కలిసి వస్తే ఇంకా వేగంగా పని జరుగుతుంది" అనే భావనతో వ్యాఖ్య చేశారు. ఇది అధికారిక ఆహ్వానం కంటే రాజకీయంగా చేసిన చమత్కార వ్యాఖ్యగా ఎక్కువగా చూడబడుతోంది. ఆ వ్యాఖ్య వెనుక ప్రధాన కారణాలు ఇవిగా విశ్లేషిస్తున్నారు.**

తెలంగాణలో BJP బలం పెంచాలని పార్టీ ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి తీసుకురావాలనే వ్యూహంగా భావించవచ్చు. కేంద్ర-రాష్ట్ర సమన్వయం ఉంటే అభివృద్ధి వేగంగా జరుగుతుందనే సందేశం ఇవ్వడం. రేవంత్ రెడ్డి గతంలో TDP, ABVP నేపథ్యం కలిగిన నాయకుడు కావడంతో BJP వర్గాలు ఆయనతో రాజకీయ అనుబంధాన్ని సూచించేలా వ్యాఖ్యానించాయి. సభలో రాజకీయ హైలైట్ క్రియేట్ చేయడానికి కూడా ఆ వ్యాఖ్య ఉపయోగపడింది. అయితే సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారని, BJPలో చేరే సూచనలు ప్రస్తుతం లేవని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. ప్రధాన మంత్రి తెలంగాణ ప్రసంగంపై రాజకీయ విశ్లేషకులు, ప్రతిపక్షాలు, సోషల్ మీడియా వర్గాలు సూచించిన కొన్ని “మైనస్” పాయింట్లు ఒకసారి పరిశీలిస్తే... రాష్ట్రానికి ప్రత్యేకంగా కొత్త హామీలు లేదా పెద్ద ఆర్థిక ప్యాకేజీలు ప్రకటించలేదని విమర్శలు వచ్చాయి. స్థానిక సమస్యలు అయిన రైతుల ఇబ్బందులు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలపై స్పష్టమైన ప్రస్తావన తక్కువగా ఉందని అభిప్రాయం వ్యక్తమైంది. ప్రసంగంలో జాతీయ అంశాలు, దేశవ్యాప్త పిలుపులు ఎక్కువగా ఉండి, తెలంగాణకు సంబంధించిన ప్రత్యేక విజన్ తక్కువగా కనిపించిందని కొందరు వ్యాఖ్యానించారు. కేంద్ర-రాష్ట్ర రాజకీయ వ్యాఖ్యలు అభివృద్ధి అంశాల కంటే ఎక్కువ ప్రాధాన్యం పొందాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. పెట్రోల్ వినియోగం తగ్గించాలి, ఖర్చులు నియంత్రించాలి వంటి సూచనలు ప్రజల ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో అంతగా కనెక్ట్ కాలేదని సోషల్ మీడియాలో చర్చ జరిగింది. రాష్ట్ర ప్రజలు ఆశించినట్లుగా ఉద్యోగాలు, ఐటీ, మెట్రో విస్తరణ, విభజన హామీలపై స్పష్టత ఇవ్వలేదని కొందరు విశ్లేషించారు. ప్రసంగం ఎక్కువగా ఎన్నికల శైలి రాజకీయ టోన్‌లో ఉందని, పరిపాలనా ప్రకటనలు తక్కువగా ఉన్నాయని కొన్ని మీడియా చర్చల్లో వినిపించింది. ఇవి ప్రధానంగా రాజకీయ విశ్లేషణలు, ప్రతిపక్ష అభిప్రాయాలు మరియు సోషల్ మీడియా స్పందనల ఆధారంగా వచ్చిన వ్యాఖ్యలు మాత్రమే అధికారికంగా ప్రభుత్వం వీటిని అంగీకరించలేదు. వాస్తవానికి నరేంద్ర మోడీ వచ్చి వరాలిస్తాడని కలలుగన్న తెలంగాణ బిజెపి ఎంపీలకు నిరాశ మిగిలింది.. పెట్రోల్ వినియోగం తగ్గించాలి ఇంధనాన్ని పొదుపు చేయాలి, ఎలక్ట్రిక్ వాహనాలు మాత్రమే వాడాలి ఇంటి దగ్గర నుంచే వర్క్ చేసుకోవాలి అనే నాలుగు మంచి మాటలే తెలంగాణ ప్రజలకు వినిపించాయి కానీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నిరుద్యోగులకు ఎలాంటి హామీ ఇవ్వకపోవడం బిజెపి స్వయంకృత అపరాధం గా భావించొచ్చు..
హాలో వాస్తవానికి సీఎం రేవంత్ రెడ్డి ని కూడా మాతో కలిసి పనిచేస్తే బాగుంటుందని రాజకీయ చమక్కు బాగానే ఉన్నా ఆయనను ఇబ్బంది పెట్టడానికి వేయబోయే స్కెచ్ అని మాత్రం మనం అర్థం చేసుకోవచ్చు.... ఇక బండి సంజయ్ కొడుకు చేసిన ఘనకార్యం మైనర్ బాలికను మద్యం తాగించి అత్యాచారం చేశాడని ఆరోపణల మధ్య ఇప్పటికే ఫోక్సో కేసు నమోదు అయిన సందర్భంగా రేవంత్ రెడ్డి డిజిపి కి ఆదేశాలు ఇవ్వడం చకచగా కొంత పోలీసు ఉన్నతాధికారులు ఈ కేసు పై విచారణ జరపడం మొదలైనప్పటికీ ఇంతవరకు ఫోక్సో కేసు నమోదు అయిన వ్యక్తి 24 గంటలు అరెస్టు చేయాల్సిన అవసరం ఉంది కానీ ప్రభుత్వం ఆ దిశగా పనిచేయకపోవడం దేనికి నిదర్శనం....

**అదే ఒక సామాన్య పౌరుడు ఫోక్సు చట్టంలో ఇరికితే వెంటనే అరెస్టు చేసి శిక్షణ విధించే పోలీసులకు కేంద్ర మంత్రి అనేసరికి కాస్త అడుగులు ముందుకు రావడం లేదేమో.... ఇవన్నీ బిజెపి నెరవేర్చని హామీలు ఒకవైపు ఉంటే ఇంకోవైపు డబుల్ ఇంజన్ సర్కారు తెలంగాణలో వస్తుంది అని పలికే బీజేపీ నేతలకు తెలియాలి తెలంగాణ అంటే ఆత్మ బలిదానాల త్యాగాల పునాదుల మీద నిర్మించబడ్డదని పాపం బిజెపి నేతలకు ఏం తెలుసు.... డబుల్ ఇంజన్ సింగిల్ ఇంజన్ ఈ పదాలన్నీ ఉత్తరాది వాళ్లు వాడుకునే భాష.. దరిద్రం ఏంటంటే దక్షిణాది రాష్ట్రాల మీద ఉత్తరాది పెత్తనాలను చెలయించడానికి సాక్షాత్ మన ఇంటి వాళ్లే వారికి సహకరించడం తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు... ఇంకోవైపు బండి సంజయ్ కొడుకు వ్యవహారం పూర్తిగా చట్టం తన గుప్పిట్లోకి తీసుకొని ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్న ప్రజలు చూస్తూ ఊరుకోరు కాబట్టి బండి సంజయ్ కి రాజకీయ పరాభవం తప్పదు చేతులారా తన రాజకీయ జీవితాన్ని తానే సమాధి చేసుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది... బండి సంజయ్ కొడుకు బండి భగీరథ అంతా శుద్ధ పూస ఏం కాదు ఎందుకంటే ఆయన గతంలో కాలేజీలో ర్యాగింగ్ చేసిన వీడియోలు మద్యం తాగి బూతులు మాట్లాడే మాటలు ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది...**

ఈ విషయంపై ప్రభుత్వం పారదర్శకంగా కేసు విచారణ జరుపకుంటే తెలంగాణలో బిజెపికి ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం కనిపించదు... గీత ఉపదేశం మనం చెప్పలే గాని మనం ఆ గీత ఉపదేశాన్ని మనం పాటించకూడదు అన్న బిజెపి నేతలు ఈ మాటకి కరెక్ట్ గా సరితూగుతారని ఇప్పటికే ప్రజలు తమ తమ ఆలోచనలు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు... మాట మాట్లాడితే దేశం కోసం ధర్మం కోసం అని వేదాలు వల్లించే ఈ పెద్ద మనుషులు తమ కడుపున పుట్టిన పిల్లలకే కనీసం విద్యాబుద్ధులు నేర్పించక జులై గా తిరిగే వారిగా సమాజంపై వదిలేయడం ఇప్పుడు తెలంగాణ సమాజం అసలు జీర్ణించుకోలేకపోతోంది.. ఇదిలా ఉంటే దీన్ని రాజకీయం చేస్తూ పూర్తిగా మా వాడిపై ఆరోపణలు చేస్తున్నారు అని అని డ్రాప్ చేసిందని ఈ పెద్ద మనుషులు చెప్పుకొస్తున్న ఒక ఆడపిల్ల జీవితాన్ని నాశనం చేసిన ఈ ప్రబుద్ధుడికి చట్టం ఎలాంటి శిక్ష వేస్తుందో చూడాల్సిందే...
మొత్తానికి మోడీ సభ ఆద్యంతం జాగ్రత్తగా ఉండండి పెట్రోల్ సేవ్ చేసుకోండి ఇంటి దగ్గర నుంచి పనిచేయండి ఎలక్ట్రానిక్ వాహనాలు వాడండి అంటూ నీతి వాక్యాలు వల్లించాడే కానీ తెలంగాణ ప్రజలకు నిరుద్యోగులకు ఎలాంటి వాగ్దానాలు చేయలేదు.... ఎందుకంటే బహుశా ప్రధానమంత్రి కూడా తెలుసు బండి సంజయ్ కుమారుడు చేసిన ఘనకార్యంపై ఆయన ఏమీ మాట్లాడకుండానే వెళ్లిపోవడం కన్నీరు కారుస్తూ మోడీ సంకలో తలపెట్టి వంతు బండి సంజయ్ కి మంచిగానే దక్కింది.

## పోలవరం ప్రాజెక్టులో కీలకమైన అంశాలను పరిష్కరించాలని విజ్ఞప్తి

అవసరమైన నిధులను కూడా మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కింద రాష్ట్రంలోని వివిధ పథకాల పునరుద్ధరణ, ఆధునీకరణకు నిధులు మంజూరు కోరుతూ లేఖ ఇచ్చారు. హర్ ఖేత్ కో పానీ కార్యక్రమంలో భాగంగా చెరువులు, కుంటల మరమ్మతులు, పునరుద్ధరణ, ఆధునీకరణ, కాలువల పూడిక తీత, గట్ల బలోపేతం లాంటి పనులు చేపట్టాల్సి ఉందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 297 నీటి వనరుల పునరుద్ధరణ కోసం రూ.285 కోట్ల నిధుల్ని విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు సీఎం చంద్రబాబు. సుప్రీం కోర్టు తుది తీర్పు వచ్చేంత వరకూ ఆలమట్టి ఎత్తు పెంచే అంశంపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయవద్దని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కు విజ్ఞప్తి చేసారు. ఆనకట్ట ఎత్తును 519.60 మీటర్ల నుండి 524.256 మీటర్లకు పెంచితే ఏపీ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని ఎలాంటి సాంకేతిక, పాలనా పరమైన అనుమతులు మంజూరు చేయవద్దని స్పష్టం చేసారు.
* అప్పర్ కృష్ణా ప్రాజెక్ట్ ఫేజ్ III కింద భూసేకరణ ఇతర సన్నాహక పనులు చేయకుండా కర్ణాటకను ఆదేశించాలని, సుప్రీం కోర్టు తుది తీర్పు వచ్చేంత వరకూ యథాతథ స్థితిని కొనసాగించాలని కోరారు.
* రాయలసీమ, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల దాహార్తిని తీర్చే పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయాలి. గోదావరి నుంచి సముద్రంలోకి వృధాగా పోయే 200 టీఎంసీల వరద జలాలలను మళ్లించేలా పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపడుతున్నట్టు వెల్లడించార. వంశధారపై నేరడి బ్యారేజ్ నిర్మాణానికి జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఏపీ నీటి అవసరాలకు అనుగుణంగా 8 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కుడివైపున హెడ్ స్లూయిస్ నిర్మాణం చేపడతామన్నారు. దీనికి అవసరమైన భూ సేకరణ కోసం ఒడిశాను ఆదేశించాల్సిందిగా కేంద్ర జలశక్తి శాఖకు సీఎం చంద్రబాబు లేఖ ఇచ్చారు.

## ఔట్ సోర్స్ ఉద్యోగులకు ఎంపి ఈటల మద్దతు

జేయేసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈటల మాట్ ఆడుతూ ఈ ఉద్యోగులు ఇళ్లు కిరాయి, పిల్లల ఫీజులు, హాస్పిటల్ ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు డబ్బులు ఇచ్చి ఉద్యోగాల్లో చేరుతున్నారు. మధ్యలో ఉన్న ఏజెన్సీలు వారికి ఇష్టం వచ్చినట్టు ఉద్యోగులను తొలగిస్తున్నారు. ఏజన్సీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్న. ఉద్యోగ భద్రత ఇవ్వాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ఇప్పుడున్న ఏజన్సీ వారు ప్రతి నెలా జీతం ఇవ్వాలి. పెద్దవాళ్లు ఎట్లన్నా బ్రతుకుతారు, వీరు ఎలా బ్రతకాలనే ఆలోచన చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. పీఎఫ్, ఈఎస్ఐ లు ఏజన్సీలు ఖచ్చితంగా కట్టాలి. లేకపోతే చర్యలు తీసుకోవాలి. హెల్త్ కార్డులు ఇవ్వాలి చనిపోతే కోటి రూపాయలు వచ్చేలా ఇన్స్యూరెన్స్ చేయించాలి. మానవత్వం లేకుండా లక్షల మంది కుటుంబాలతో చెలగాటమాడవద్దు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు లేకపోతే ఆఫీస్లు కూడా నడవవు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఇలాంటి వారి బ్రతుకులు మాత్రం మారడం లేదు. పాలకులు మానవత్వంతో స్పందించినప్పుడే ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. మేము ఏ పార్టీలో ఉన్నా పేదల కోసం మాట్లాడతాము. మీ సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాట కార్యాచరణ రూపొందించండి... నా సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.

## నా ప్రాణ స్నేహితుడా..

అతనితో కలిసి దిగిన ఫోటోలను షేర్ చేశారు. భరత్ మృతి తనకు తీరని లోటని రాసుకొచ్చారు అషు రెడ్డి. 'ఇది నాకు తీరని లోటు... నా ప్రాణ స్నేహితుడు, నా కుటుంబం, అత్యంత ఆత్మీయుడైన వ్యక్తి ఇప్పుడు శివయ్యతో ఉన్నాడు. నీకు చేరని ఓ సందేశాన్ని నేను పోస్ట్ చేస్తానని ఎప్పుడూ అనుకోలేదు. నీ చిరునవ్వు, నీ ముఖం ఎప్పటికీ గుర్తుంటాయి.. భరత్ కాంత్.. నా ప్రాణ స్నేహితుడా, బరువైన, విరిగిన హృదయంతో, వీడ్కోలు భరత్.' అంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు. భరత్ కాంత్ మృతి పట్ల పలువురు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్, సినీ నటులు విచారం వ్యక్తం చేశారు. బిగ్ బాస్ ఫేం షణ్ముఖ జశ్వంత్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏపీలోని నెల్లూరుకు చెందిన నటుడు భరత్ కాంత్ (31), కెమెరామెన్ త్రిలోక్ (31) ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. పదేళ్ల క్రితం హైదరాబాద్ నగరానికి వచ్చిన వీరిద్దరూ నానక్రామ్గూడలో నివాసం ఉంటూ సినిమా ఛాన్సెస్ కోసం ప్రయత్నించారు. ఇప్పటికే పలు షార్ట్ ఫిల్మ్స్ నటించిన భరత్ కాంత్... రీసెంట్గా టెనెంట్ సినిమాలో హీరోగా చేసి గుర్తింపు తెచ్చుకున్నారు. అటు తిలక్ వర్మ సైతం సినిమాటోగ్రాఫర్గా ప్రయత్నాలు చేస్తుండగా ఇంతలోనే ఈ ఘోరం జరిగింది.వ్యక్తిగత పనుల నిమిత్తం సొంతూరుకు వెళ్లిన ఇద్దరూ శనివారం రాత్రి కారులో వెళ్లారు. ఆదివారం తెల్లవారుజామున అంబర్పేట ORR ఎక్కి శంషాబాద్ వైపు వెళ్తుండగా... వీరు ప్రయాణిస్తున్న కారు ముందు వెళ్తున్న కంటైనర్ను ఢీకొట్టింది. ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో కారు నుజ్జయ్యింది. అతి వేగమే ఘటనకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీరి మృతి పట్ల సినీ ఇండస్ట్రీ విచారం వ్యక్తం చేసింది.

# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన గత ప్రభుత్వం

- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ ఆరోపణ
- సంకల్ మద్ది కేజీబీవీ పాఠశాల సమ్మర్ క్యాంపులో ఎమ్మెల్యే జీఎంఆర్

**జయభేరి, దేవరకద్ర :**




గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆరోపించారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్ మండలం సంకలమద్ది సమీపంలోని కేజీబీవీ పాఠశాలలో సోమవారం నిర్వహించిన సమ్మర్ క్యాంపులో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులను పట్టించుకోలేదని, పదేళ్ల పాలనలో టీచర్ల నియామకాలను చేపట్టలేదని, విద్యాశాఖకు నిధులు కేటాయించలేదని బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యాశాఖకు అధిక నిధులు కేటాయించడంతో పాటు 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశామని, 15 ఏళ్ల తర్వాత సుమారు 19,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, స్కూలు ప్రారంభమైన మొదటి వారంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం లు పంపిణీ చేశామని, పదేళ్లలో ఎన్నడు లేని విధంగా విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు.దేవరకద్ర నియోజకవర్గం లో గత పాలకులు పదేళ్లు అధికారంలో ఉండి, కనీసం డిగ్రీ కాలేజ్ ను ఏర్పాటు చేయలేకపోయారని, కానీ తాము అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ మంజూరు చేశామని, చిన్న చింతకుంట మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఏకాగ్రతతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సమ్మర్ క్యాంప్ లో అధ్యాపకులు ఇస్తున్న శిక్షణను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ టీచర్స్ ఉంటారని, విద్యార్థులకు మంచి విద్యాబోధన అందుతుందని తెలిపారు. చదువుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చని అన్నారు. తాను, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుని ఈ స్థాయికి వచ్చామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధ్యాపక సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---



## మాజీ ఎంపీటీసీ మృతి

- కౌకుంట్లలో విషాదం

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మాజీ ఎంపీటీసీ పాపి గాని కిష్టన్న భార్య మాజీ ఎంపిటిసి పాపి గాని పద్మమ్మ గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. దీంతో కౌకుంట్ల లో తీవ్ర విశాధ ఛాయాలు అలుము కున్నాయి. అందరితో కలిసి మెలిసి ఉండే పద్మమ్మ ఇక లేదన్న వార్తను ఆమె కుటుంబ సభ్యులు జీర్ణించు కోలేకపోతున్నారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పరామర్శించారు. ఆమె పార్ధీవ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

---

## మాజీ ఎంపిటిసి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మాజీ ఎంపీటీసీ కిష్టన్న కుటుంబ సభ్యులను సోమవారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ కిష్టన్న భార్య మాజీ ఎంపిటిసి పద్మమ్మ గుండెపోటుతో సోమవారం అకాల మరణం చెందారు .ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల కౌకుంట్ల గ్రామానికి వచ్చి మృతురాలు మాజీ ఎంపీటీసీ పద్మమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

---

## భూ నిర్వాసితులకు దుకాణాలు ఇవ్వాలి

- వర్తక సంఘం రద్దుచేసి టెండర్లు పిలవాలి
- తెలంగాణ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి, కమిషనర్,ప్రిన్సిపల్ సెక్రెటరీలకు వినతులు

**జయభేరి, యాదగిరిగుట్ట, మే 11:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తూ కోట్లాది రూపాయల విలువైన 93 ఎకరాల భూమిని ప్రభుత్వానికి ఇచ్చాము. మాకు ఉపాధి పోయింది. కొండపైన దుకాణాలు ఇవ్వాలి.కొండపైన దేవస్థానం ఖజానాకు గండి కొడుతున్న వర్తక సంఘాన్ని రద్దు చేయాలని బూడిద సురేందర్, బూడిద నాగరాజు,బూడిద దేవమ్మ,బూడిద పద్మ, బూడిద నరసింహ,బూడిద సాయి కృష్ణ తదితరులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామన్ కు వినతి పత్రాలు సమర్పించారు. మేం యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధికి మా భూములు ఇచ్చి సహకరించిన రైతులు, ఈ ప్రాంత నిరుద్యోగులు తమరితో కొండపైన వర్తకులకు అనుకూలంగా మాట్లాడుతున్న రాజకీయ నాయకులు గతంలో వారికి వ్యతిరేకంగా మాట్లాడిన వారే అధిక ధరలకు వస్తువులను అమ్మి భక్తులను దోపిడీ చేస్తున్న విషయము అన్ని రాజకీయ పార్టీలకు తెలిసిందే. యాదగిరిగుట్ట దేవస్థానం ఆదాయానికి ఏడాదికి సుమారు రూ.30 కోట్లు నష్టపరిచే వర్తకులకు మద్దతు తెలపడం అన్యాయమని భావిస్తున్నాం. కొండకు ఉత్తర దిక్కులో గండిచెరువు నుండి ఊరకుంట చెరువు వరకు 93.03 ఎకరాల భూములను స్వచ్ఛందంగా రైతులకు ఎలాంటి దుకాణాలు లేవు. మేము ఇచ్చిన భూముల్లోనే వర్తకులకు దుకాణ సముదాయాలు కట్టించారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా వర్తకులు ఎలాంటి ఆర్థిక, ఆస్తి నష్టం జరగలేదు. కానీ మాజీ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు తాత ముత్తాతల నుంచి సంక్రమించిన వందల ఏళ్లనాటి భూములను రైతులు జీవనోపాధిని కోల్పోయి అప్పగించి ప్రభుత్వానికి అండగా నిలబడ్డారు. రైతు కుటుంబాలతో పాటు నిరుద్యోగ యువత కూడా ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళ్తున్నారు. అయినప్పటికీ స్థానికులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. ఉపాధి కోసం న్యాయం జరగాలని రైతులు, నిరుద్యోగులం నిస్వార్ధ పోరాటం చేస్తున్నాం. యాదగిరిగుట్ట దేవస్థానం ఈవోగా తమరు ఇప్పటికైనా నష్టాన్ని గుర్తించి వర్తక సంఘంలోని దుకాణాలను టెండర్ నిర్వహించాలని కోరుతున్నాము.

---

## ప్రజాభిప్రాయానికి నిదర్శనం.. సంతకాల సేకరణ...

- యాదగిరిగుట్ట కొండపైన షాపులను రద్దు చేసి టెండర్ల నిర్వహణకు చేపట్టిన సంతకాల సేకరణకు భారీ స్పందన : యాదాద్రి పరిరక్షణ కమిటీ
- వర్తక సంఘం రద్దుచేసి స్థానిక ఉద్యోగులకు చెందేలా టెండర్ వేయాలని డిమాండ్
- నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమం కొనసాగిస్తామని వెల్లడి


**జయభేరి, యాదగిరిగుట్ట, మే11 :**



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువైన యాదగిరిగుట్ట కొండ పైన వర్తక సంఘం రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నట్లు తేటతెల్లమైందని యాదాద్రి పరిరక్షణ కమిటీ తెలిపింది. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుట్ట చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన శిబిరానికి పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి వర్తక సంఘం రద్దు చేయాలన్న డిమాండ్ కు అనుకూలంగా సంతకాలు చేశారని, నిరుద్యోగుల నుంచి భారీ స్పందనకనిపించిందని పరిరక్షణ కమిటీ వివరించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కొండపైన వర్తక సంఘం పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి గురించి 114 షాపులు వాళ్ళు వారి సొంత ఆస్తిలాగా గత కొన్నేళ్లుగా వారే అనుభవిస్తూ టెండర్ లు వేయకుండా కొత్తవారికి పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పన లేకుండా చేస్తున్నారని విమర్శించారు. గతంలో 14 షాపులకు ఇప్పుడు 114 షాపులు ఎలా పెరిగాయి. వారికి ఏ ప్రతిపాదికన కేటాయించారు. ఆ లిస్ట్ బయటకు వెల్లడించాలని ప్రశ్నించారు. ఈ వివరాలు అన్ని అక్కడికి వచ్చిన స్థానిక ప్రజలకు వివరిస్తూ చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సంతకాల ప్రతులను సంబంధిత దేవాదాయ, ధర్మాదాయ శాఖ పాటు ప్రభుత్వ పెద్దలకు ఇవ్వడం జరుగుతుందని అన్ని కమిటీ వారు తెలిపారు. ఈ సంతకాల సేకరణ ఉద్యమంలో కాటబత్తిని ఆంజనేయులు,సుడుగు జీవన్ రెడ్డి,పల్లపు బాలయ్య, దేవపూజ అశోక్, దండబోయిన వీరేష్, బండ రామస్వామి, గ్యాదపాక బాల్ నర్సింహా, బీర్ల మహేష్,మాటూరి బాలయ్య,బుగ్గ ఆంజనేయులు,సబ్బల ఉప్పలయ్య,మిరియాల క్రిష్ణ, కల్వకొలను సతీష్,కోన్నె సంజీవ,బండి అనిల్, గోపగాని ప్రసాద్, కర్రె ప్రవీణ్, మందోజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.




---



## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**జయభేరి, యాదగిరిగుట్ట, మే11:**

యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. సోమవారం గృహ ప్రవేశంలో పాల్గొని లబ్ధిదారులు దుబ్బాక స్వప్న దంపతులకు పట్టువస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం జరుగుతోందని, లబ్ధిదారుల గృహప్రవేశాల్లో వారి కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతీ ఒక్క అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణీభరత్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ బరిగె రమ్య రాంచందర్, కౌన్సిలర్లు కాటబత్తిని స్వప్నఆంజనేయులు, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, బూడిద మధు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గౌళీకార్ అరుణరాజేష్, బండి జంగమ్మ, రహీమాసలాం, కాంగ్రెస్ నేతలు బందారపు భిక్షపతి, నువ్వుల రమేష్, బాల్ రెడ్డి, ఎరుకల హేమేందర్, గుడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రతి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పినే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




**జయభేరి, యాదగిరిగుట్ట, మే 11 :**

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. సోమవారం యాదగిరిగుట్ట మండలంలోని చిన్న గౌరాయపల్లిలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహిళల అభివృద్ధి,స్వయం ఉపాధి కార్యక్రమాలకు తోడ్పాటుగా మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీఠం వేస్తోందని,ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాలన్నీ అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

---

## బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభుత్వం

- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్



**జయభేరి, దేవరకద్ర :**

బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ మండలం చౌలతండా పరిధిలోని ఏకులగట్టు తండాలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరయ్యారు. అలాగే మూసాపేట్ మండలం దాసర్ పల్లిలో కూడా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ కుటుంబం తరపున నూతన వస్త్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

---

## "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"




**జయభేరి, ఉప్పల్ :**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌లో నిర్వహిస్తున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" విద్యా వారోత్సవాల్లో భాగంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో మే 11 నుండి 17 వరకు నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల వివరాలను పరిశీలించిన ఎమ్మెల్యే గారు, విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి వారోత్సవాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. విద్య, సాంస్కృతికం, క్రీడలు, సామాజిక అవగాహన వంటి విభిన్న అంశాలపై నిర్వహించే పోటీలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కళాశాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యారంగానికి అధిక ప్రాధాన్యత

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్
- భూత్పూర్ లో డిజిటల్ క్లాస్ రూమ్ బోర్డుల ప్రారంభం

**జయభేరి, దేవరకద్ర :**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వం జూనియర్ కాలేజీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఐఎఫ్ పి ఎస్ మరియు ఐ డి పి ఎస్ బోధనతో నాణ్యమైన విద్య భవిష్యత్తుకు నాంది కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ క్లాస్ రూమ్ బోర్డులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ 202627 విద్యా సంవత్సరం నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో (జిజేసి) ఇంటర్ విద్యార్థుల కోసం డిజిటల్ విద్యను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఐఎఫ్ పి ఎస్, ఐడిపిఎస్ బోధనను ప్రవేశ పెట్టిందన్నారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఎమ్మెల్యే సుచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ




**జయభేరి, గజ్వేల్, వర్గల్ మే 11 :**

వర్గల్ మండలం గౌరారం లో నూతనంగా అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు సోమవారం భూమి పూజ చేశారు. అంబేడ్కర్ చిత్రపటం వద్ద విశేష పూజలు నిర్వహించి బి.ఆర్ అంబేడ్కర్ జ్ఞాపకతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బౌద్ధం స్వేచ్ఛ, సమానత్వం చాటుతుందన్నారు. ప్రపంచ శాంతి, దేశ అభివృద్ధికి గౌతమ బుద్ధుని బోధనలు, అంబేడ్కర్ ఆలోచన విధానాల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. అంబేడ్కర్ ఎంతో శ్రమించి ఉన్నత చదువులు చదివి అహర్నిశలు శ్రమించి బహుజనులకు సమాజంలో నీడను కల్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోర్క నర్సింలు, మంకి రామచంద్రం, బోర్కా చంద్రం, జుట్టు మలేష్, జుట్టు రాజు,బోర్కారాజు, మంకి. నర్సింలు,జుట్టు.ఎల్లం,జుట్టుమల్లయ్య, మంకి అశోక్ మంకి కనకరాజు, బోర్కా మహేష్ మరియు అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో అర్హులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ


- లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే శంకర్



**జయభేరి, షాద్ నగర్, మే 11 :**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన 64 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే శంకర్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగయ్య, అధికారులు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నమస్తే తెలంగాణ రిపోర్టర్ రవినీ పరామర్శించిన మాజీ శాసనసభ్యులు



**జయభేరి, గుడిపల్లి :**

గుడిపల్లి మండల రిపోర్టర్ రవికి కందిరిగలుకరవడం వల్ల గాయపడిన రవినీ పి ఏ పల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. మాజీ శాసనసభ్యులు వెంట BRS నాయకులు తదితరులు వెళ్లి రవిని పరామర్శించినారు.

# తమిళనాట కర్మ రిటర్న్స్...

- పలకరించుకోని విజయ్, ఉదయనిధి..







**జయభేరి, చెన్నై, మే 11 :**

తమిళనాడు ముఖ్యమంత్రిగా టీవీకే అధినేత జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు తొమ్మిది మంది టీవీకే నేతలు మంత్రులుగా ఆదివారం ప్రమాణం చేశారు. నేడు తమిళనాడు అసెంబ్లీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. తమిళనాడు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ తాత్కాలిక స్పీకర్గా కరుప్పయ్యతో ప్రమాణ స్వీకారం చేయించగా, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించనున్నారు. అసెంబ్లీ వ్యవహారాలను తాత్కాలిక స్పీకర్ నిర్వహించే ముందు ఆయన బాధ్యతలు స్వీకరిస్తూ ప్రమాణం చేశారు. మొదట తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, ఆ తర్వాత 9 మంది మంత్రులతో స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తరువాత అసెంబ్లీలో పక్ష నేతలు ఉదయనిధి స్టాలిన్ (డీఎంకే), ఎడప్పాడి పళనిస్వామి (అన్నాడీఎంకే) ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేయనున్నారు. తర్వాత మాజీ ముఖ్యమంత్రి ఓ. పన్నీర్ సెల్వం, మాజీ మంత్రులు, ప్రభుత్వ ప్రధాన విప్ల అసెంబ్లీలో నేడు ప్రమాణ స్వీకారం చేస్తారు. వీరి తరువాత మిగతా ఎమ్మెల్యేలు వారి తమిళ అక్షర క్రమంలో ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేయనున్నారని తెలిసిందే. సోమవారం ఉదయం అసెంబ్లీ హాలుకు వచ్చిన ముఖ్యమంత్రి విజయ్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ ఒకరికొకరు ఎదురుపడ్డారు. తరువాత సీఎం సీటులో విజయ్, ప్రతిపక్ష నేత సీటులో ఉదయనిధి స్టాలిన్ కూర్చున్నారు. ఇద్దరూ ఎదురెదురుగా కూర్చున్నప్పటికీ కనీసం పలకరించుకోలేదు, ఒక్కమాట కూడా మాట్లాడుకోలేదు. ఇద్దరూ ఒకరినొకరు చూడలేదన్నట్లుగా వ్యవహరించారు.

కర్మ రిటర్న్స్.. ప్రతిపక్షనేతగా ఉదయనిధి

విజయ్ పార్టీ స్థాపించిన తరువాత మెల్లగా ప్రచార సభలు నిర్వహిస్తున్న సమయంలో ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యల్ని టీవీకే కార్యకర్తలు, విజయ్ ఫ్యాన్స్ గుర్తుచేసుకుంటున్నారు. ఉదయనిధి స్టాలిన్, విజయ్ ఇద్దరూ సినిమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వారే. అయితే ఉదయనిధి తండ్రి ఎంకే స్టాలిన్, తాత కరుణానిధి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చారు. క్రమంలో తనను తాను నిరూపించుకుంటూ డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగారు. మరోవైపు విజయ్ సొంతంగా ఎలాంటి అండ లేకుండా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. విజయ్ రాజకీయ సభలు పెడుతున్న తొలి రోజుల్లో ఉదయనిధి ఘాటు వ్యాఖ్యలు చేశారు. విజయ్ని పార్ట్ టైం పొలిటీషియన్ అని, ఆయనకు రాజకీయాలు అంతగా తెలియవంటూ ఎద్దేవా చేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. తాను సినిమా నుంచే పాలిటిక్స్ లోకి వచ్చినప్పటికీ.. విజయ్ని మాత్రం రీల్ యాక్టర్, పార్ట్ టైం లీడర్ అని ఎద్దేవా చేశారు. ప్రజల సమస్యలు, రాష్ట్రం గురించి అవగాహనా లేని వారు రాజకీయాల్లోకి ఏం చేస్తారంటూ విజయ్ని టార్గెట్ చేశారు. డీఎంకేను విమర్శించేందుకు, ఇతరులకు అధికారం కట్టబెట్టేందుకు విజయ్ రాజకీయాలు మొదలుపెట్టారని విమర్శించారు. విజయ్ మాత్రం ఓ ప్లాన్ ప్రకారం పార్టీని బలోపేతం చేసుకుంటూ అభ్యర్థుల ఎంపిక, ప్రచారం విషయంలో జాగ్రత్తలు తీసుకున్నారు. ఎవరి మద్దతు లేకుండా, ఎవరితోనూ పొత్తులు లేకుండా తమిళగ వెట్రి కళగం (TVK) పార్టీ ఎన్నికల బరిలోకి దిగి 108 స్థానాలు సాధించి సత్తా చాటింది. డీఎంకే కూటమి 73 స్థానాలు, అన్నడీఎంకే కూటమి 53 చోట్ల నెగ్గింది. ప్రస్తుతం రాజకీయ సమీకరణాలు మారిపోయాయి.తొలి ఎన్నికతోనే సత్తా చాటిన విజయ్.. కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర చిన్న పార్టీల మద్దతుతో తమిళనాడు ముఖ్యమంత్రి అయ్యారు. పార్ట్ టైం పొలిటీషియన్ అని పిలిచిన ఉదయనిధి నేడు ప్రతిపక్షనేతగా మిగలగా, అన్ని మాటలు పడి అవమానాలు ఎదుర్కొన్న విజయ్ సీఎం స్థానంలో కూర్చున్నారు. దాంతో కర్మ అనేది తిరిగి వస్తుందని, దాని నుంచి తప్పించుకోలేరు అని టీవీకే కార్యకర్తలు, విజయ్ ఫ్యాన్స్ అంటున్నారు.

## పోలీస్ సిబ్బందికు హీట్ వేవ్ అవేర్నెస్ అవగాహన సదస్సు

**జయభేరి, విశాఖపట్నం:**



ఆయుర్ జీవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పోలీస్ సిబ్బందికి దాహార్తిని తీర్చే హీట్ వేవ్ అవగాహన మరియు సహాయక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి.హెచ్. రాజేష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండుతున్న ఎండల్లో ప్రజల భద్రత కోసం విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిని గుర్తించి, వారికి ఓఆర్ఎస్ పాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, మాస్కులు, న్యాప్కిన్లు అందించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఇప్పటివరకు ఎవరూ ఈ విధంగా పోలీసుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు రాలేదని, ఆయుర్ జీవ ఫౌండేషన్ చేసిన సేవ నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు. భవిష్యత్తులో పిల్లల సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంలో పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఫౌండేషన్ నిర్వహించే సమావేశాలు, సేవా కార్యక్రమాలకు కూడా తప్పకుండా హాజరవుతామని పేర్కొన్నారు.తదుపరి గురుద్వారా, అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, జైల్ రోడ్, జగదాంబ తదితర ప్రధాన సిగ్నల్ పాయింట్ల వద్ద విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు కూడా ఓఆర్ఎస్ పాకెట్లు, మజ్జిగ, మాస్కులు, న్యాప్కిన్లు పంపిణీ చేయడం జరిగింది. జగదాంబ జంక్షన్ వద్ద టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ,ఎండలో గంటల తరబడి విధులు నిర్వహిస్తున్న మా పరిస్థితిని గుర్తించి మాకు అవసరమైన వస్తువులు అందించడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అందరూ ఓఆర్ఎస్‌ను నీటిలో కలుపుకొని సేవించగా, వేసవి వేడిలో ఇది ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుర్ జీవ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఎస్. సుబ్బలక్ష్మి , సభ్యులు డాక్టర్ చాందిని, పవిత్ర, కంచరపాలెం ట్రాఫిక్ ఎస్ఐ ప్రకాష్, మహారాణిపేట ట్రాఫిక్ ఎస్ఐ ఉమామహేష్ , ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సోనీ తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం ఇచ్చాకే పనులు..!

**జయభేరి, తుర్కపల్లి, మే 11 :**



భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందజేసిన తరువాతనే పనులను ప్రారంభించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామ చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో భూనిర్వాసితులు నిరసన వ్యక్తం చేశారు, డబ్బులు ఇవ్వకుండా పనులు ఏమిటని అన్నారు. ఎలా మొదలు పెడతారని చేతిలో చిల్లి గవ్వ పెట్టకుండా పనులు ఎలా మొదలుపెడతారని మమ్మల్ని రోడ్డుమీద పడేస్తారా అంటూ గంధమాల రిజర్వాయర్ భూ నిర్వాసితులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులకు నిర్వాసితులు మనోవేదనను వెలిబుచ్చారు.

ఈ సందర్భంగా కల్లూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 80 ఎకరాలకే పరిహారమా రిజర్వాయర్ కింద వేల ఎకరాలు సేకరిస్తుండగా కేవలం 80 ఎకరాలకు మాత్రమే పరిహారం చెల్లించి పనులు ప్రారంభించడం పై అగ్రహాన్ని వ్యక్తం చేశారు. మిగిలిన బాధితుల నష్టపరిహారం గురించి అధికారులను అడిగితే పట్టించుకోవడంలేదని ,తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. గంధమల్ల లోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రం ప్రారంభించి 10 రోజులు గడుస్తున్న కేవలం 3 లారీల ధాన్యం మాత్రమే తరలించడంపై ఆయన అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు లారీల కొరత కొనుగోలు చేసిన ధాన్యం కేంద్రాల్లోనే పేరుపోయిందని, రైతు ఏరువు ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు.

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రభలుగాలు కలిపిన ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతులను ముంచుతోందన్నారు అకాల వర్షాలు తరుముకొస్తున్న ధాన్యం తరలించకపోవడం దారుణమని అన్నారు. వెంటనే లారీల కొడుతున్న అధిగమించి జర్నీ బ్యాగులను అందుబాటులో ఉంచాలన్నారు. క్వింటాలకు నాలుగు కిలోల తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని అన్నారు. రైతుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు కంటనీరు పెడితే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని వెంటనే ధాన్యం కొనుగోలు ముమ్మరం చేయకపోతే బాధితులతో కలిసి కలెక్టరేట్ను దిగ్బందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బద్దు నాయక్, మోతీరాం నాయక్, రాగుల లక్ష్మి రామచంద్రం, మండల సెక్రటరీ జనరల్ పరమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో 50మంది చిన్నారులకు సైకిల్స్ పంపిణీ చేసిన జగ్గారెడ్డి



**జయభేరి, సంగారెడ్డి :**

సంగారెడ్డి పట్టణంలోని 50 మంది చిన్నారులకు సోమవారం జగ్గారెడ్డి సైకిల్స్ పంపిణీ చేశారు. ఈ వేసవి సెలవుల్లో ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని ఈ సందర్భంగా జగ్గారెడ్డి చిన్నారులకు సూచించారు. ఎండలో సైకిల్స్ తొక్కవద్దన్నారు. తమ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకున్న చిన్నారులకు విడతల వారీగా సైకిల్స్ పంపిణీ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు 320 సైకిల్స్ పంపిణీ పూర్తయింది. మరో 600సైకిల్స్ పంపిణీ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జార్జ్, చిద్రుప్ప రఘు గౌడ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, సుదీప్ పాల్గొన్నారు.



## చెరువుల చెంత హైడ్రా సీసీటీవీ నిఘా

- ఆక్రమణలకు ఆస్కారం లేకుండా చర్యలు
- 900ల కెమేరాలను అమర్చి నిరంతర పర్యవేక్షణ

**జయభేరి, హైదరాబాద్, మే 11:**

చెరువుల పరిరక్షణకు హైడ్రా పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసింది. మట్టితో నింపి కబ్జా చేయాలనే ప్రయత్నాలకు చెక్ పెట్టింది. చెరువుల చెంత సీసీటీవీ కెమేరాలు పెట్టి గట్టి నిఘా ఏర్పాటు చేసింది. వీటిని హైడ్రా కార్యాలయంలోని సర్వర్‌కు అనుసంధానించింది. నిరంతరం చెరువుల చెంత ఏం జరుగుతుందో తెలుసుకునే వ్యవస్థను హైడ్రా కార్యాలయం నుంచే పర్యవేక్షించేలా ఏర్పాటు చేసింది. సీసీటీవీ కెమేరా నిఘా వ్యవస్థను సోమవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రారంభించారు. చెరువులలో మట్టి పోయకుండా.. ఆక్రమణలు జరగకుండా ఇప్పటికే లేక్ ప్రొటెక్షన్ టీమ్‌లు పర్యవేక్షిస్తున్నాయి. వీటికి తోడు సీసీటీవీ కెమేరా వ్యవస్థ అదనంగా అందుబాటులోకి వచ్చినట్టయ్యింది. చెరువుల్లో ఎవరైనా నిర్మాణ వ్యర్థాలు వేసినా.. మట్టితో నింపేందుకు ప్రయత్నించినా..కబ్జాలు చేసినా సీసీటీవీ కెమేరాల ద్వారా తెలుసుకునే వెసులుబాటు హైడ్రాకు లభించింది. హైడ్రా కార్యాలయంలో ఉన్న కంట్రోల్ రూం నుంచి మోనిటర్లద్వారా నిరంతరం పరిశీలిస్తారు. మట్టిని తెచ్చి పోసిన పక్షంలో ఆ వాహనం వివరాలను తెలుసుకోవడంతో పాటు.. అక్కడే ఉన్న లేక్ ప్రొటెక్షన్ టీమ్‌ను కూడా అప్రమత్తం చేస్తారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఉన్న మోనిటర్లకు కూడా చెరువుల చెంత హైడ్రా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమేరాలను అనుసంధానం చేశారు. దీంతో నిఘా మరింత పటిష్టంగా ఉంటుందని హైడ్రా కమిషనర్ చెప్పారు. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్యతో పాటు అదనపు కమిషనర్ ఆర్ సుదర్శన్ కూడా సీసీటీవీ వ్యవస్థను ప్రారంభించిన వారిలో ఉన్నారు.

## టి హబ్ లో కాగ్నిచాంప్ ఇండియా స్కాలర్షిప్



**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలో విద్యా రంగానికి కొత్త దిశను సూచిస్తూ లక్షకు పైగా విద్యార్థుల భాగస్వామ్యంతో నిర్వహించిన కాగ్నిచాంప్ ఇండియా స్కాలర్షిప్‌తెలంగాణ 2026 కార్యక్రమం టీహబ్లో నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎంపిక చేసిన టాప్ 100 మేధావులు, వారి తల్లిదండ్రులు, విద్యావేత్తలు, పాఠశాలల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయప్రకాష్ నారాయణతో పాటు కాగ్నిటివ్ స్కోర్ ఏఊఫౌండర్స్ కీర్తి కుమార్‌జైన్, విక్రమ్సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఇప్పటికే టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్లో దేశానికి నాయకత్వం వహిస్తోందన్నారు. ఇప్పుడు కాగ్నిటివ్ రెడీనెస్ కూడా ముందుండాలని, ప్రపంచ స్థాయి సంస్థలు భవిష్యత్లో ఉద్యోగులను ఎంపిక చేసేటప్పుడు మార్కుల కంటే సమస్యల పరిష్కారంలో ఎలా ఆలోచిస్తారు, ఎలా పరిష్క రిస్తారు అనే అంశాలను ఎక్కువగా పరిశీలిస్తాయన్నారు.

# చిన్న పత్రికల సంక్షేమానికి అండగా ఉంటాం

- అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు ఘన సన్మానం
- సీఏ సర్టిఫికెట్ సమస్య పరిష్కారానికి కృషి
- మంత్రి, కమిషనర్ లతో పాటు మీడియా అకాడమీ చైర్మన్ దృష్టికి మీ సమస్యలు తీసుకెళ్లాం : విరాహత్ అలీ



జయభేరి, హైదరాబాద్ :

చిన్న, మధ్య తరహా పత్రికలు, మ్యాగజైన్స్ ఎడిటర్ల సంక్షేమం కోసం తమ యూనియన్ తల్లిలా అండగా ఉంటుందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ పేర్కొన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీలకు చిన్న, మధ్య తరహా పత్రికల నుంచి సభ్యులుగా నియమితులైన వారిని తెలంగాణ స్మాల్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షుడు యూసుఫ్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన విరాహత్ అలీ మాట్లాడుతూ.. చిన్న పత్రికల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. చిన్న మధ్య తరహా ప్రతికల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ ముకుంద్ రెడ్డిలతో పాటు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన వివరించారు. అక్రిడిటేషన్ల జారీలో ఇబ్బందిగా మారిన సీఏ సర్టిఫికెట్ నిబంధనపై సమాచార శాఖ కమిషనర్‌తో చర్చించామని, త్వరలోనే ఈ సమస్య తొలిగిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్స్, ప్రతి నెలా జారీ చేసే ప్రకటనల విషయంలో సమాచార శాఖ మంత్రి, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేద్దామని విరాహత్ అలీ అన్నారు. కమిటీ సభ్యులుగా ఎంపికైన వారు క్షేత్రస్థాయిలో పోరాడి అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులు వచ్చేలా చూడాలని సూచించారు. పత్రికల ప్రకటనల పెండింగ్ బిల్లులు త్వరగా విడుదలయ్యేలా ప్రయత్నిస్తున్నామని, ఐకమత్యంతోనే హక్కులను సాధించుకోగలమని పిలుపునిచ్చారు. అనంతరం అక్రెడిటేషన్ కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు.



**యూనియన్ లో చేరిన అగస్టిన్**

ఈ కార్యక్రమంలో 'వుదయం' దినపత్రిక ఎడిటర్ అగస్టిన్ తిరిగి యూనియన్‌లో చేరగా, ఆయనను విరాహత్ అలీ సాదరంగా ఆహ్వానించి సభ్యత్వాన్ని ఇచ్చారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అశోక్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల సమన్వయ కర్త బాలరాజు నేతృత్వంలో జరిగిన ఈ సన్మాన సభలో టియుడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్, మధు గౌడ్, హెచ్‌యూజె అధ్యక్షుడు శంకర్, చిన్న పత్రికల సంఘం కోశాధికారి ఆజంఖాన్, రాజిరెడ్డి, దయానంద్, అల్వాల్ హన్మంతు, ఎస్ ఎస్ కె హుస్సేన్, మాతంగి దాస్, దైవాదీనం, బాలకృష్ణ,గోల్ల రమేష్,ఆమన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం

- ఐయన్ టియుసి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి నియామకం

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్ర ఐయన్ టియుసి ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డికి ఐయన్ టియు సి ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు సోలంకి ప్రసాద్ శర్మ నియామక పత్రం అందజేశారు. హైదరాబాద్ లో జరిగిన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కార్మికులకు అండగా నిలబడి, వారికి భరోసా కల్పిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చెయ్యడం ద్వారానే కార్మికుల హక్కుల సాధన, అమలు సాధ్యమని, రాష్ట్రంలో ఐయన్ టియుసి ఫెడరేషన్ ను విస్తరించాలని కోరినారు. జాతీయ అధ్యక్షులు ఆదేశాల ఆదేశాలమేరకు శక్తి వంచన లేకుండా కార్మికుల సంక్షేమం కోసం, హక్కుల రక్షణలో క్రియాశీలకంగా పని చేస్తామని డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి అన్నారు. నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తానని సంఘం విస్తరణకు త్వరలో రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో కమిటీలు వేస్తామని అన్నారు.తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానం




జయభేరి, ఉప్పల్ :

తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఎడ్యుకేషన్ వీక్" కార్యక్రమాలలో భాగంగా ఉప్పల్ ZPHS లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. స్కూల్ అభివృద్ధికి 18 కోట్లు కేటాయించడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో MEO, HM BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మున్సిపల్ చైర్మన్

- అందరి సహకారంతో మున్సిపాలిటీనీ తీర్చిదిద్దుతాం - మున్సిపల్ చైర్మన్ జాం రవి



జయభేరి, శామీర్ పేట్, మే 11:

జిల్లా లోనే ముడుచింతల పల్లి మున్సిపాలిటీనీ అగ్రగామిగా నిలపడమే తన ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ జాం రవి స్పష్టం చేశారు. మున్సిపల్ పరిధి లోని జగ్గంగూడ గ్రామంలో ఎంపీ నిధుల నుండి 10 లక్షలు, . మున్సిపల్ నిధులు 2 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రతి గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను ప్రాధాన్య క్రమంలో చేపడుతున్నామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనలో రాజీ పడబోమన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం కౌన్సిలర్లు విష్ణువర్ధన్ రెడ్డి, జంగారెడ్డి, రమేష్ మాట్లాడుతూ చైర్మన్ జాం రవి నాయకత్వంలో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా పాలకవర్గం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ సనా షాహీన్, బీజేపీ జిల్లా రూరల్ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అనిల్ రెడ్డి, నాయకులు బాల్ రెడ్డి, జహంగీర్, నాగరాజు, శ్రీకాంత్ రెడ్డి, స్వామి, విష్ణు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువతో ముప్పు తిప్పలు పడుతున్న నాగులపల్లి గ్రామస్తులు

- మురికి కాలువ ముప్పు నుండి నాగులపల్లి గ్రామాన్ని రక్షించండి
- షాద్ నగర్ మునిసిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన పాలక మండలి నాయకులు




జయభేరి, షాద్ నగర్, మే 11 :

మురికి కాలువ ముప్పుతో గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు. రహదారిపై వెళ్లాలంటే ముక్కు మూసుకుని వెళ్లాల్సిందే. రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో ఉన్న మురికి నీటి కాలువలోకి షాద్ నగర్ మున్సిపాలిటీ మురుగు నీటిని వదలటం వల్ల కాలువ కలుషితం కావడంతో మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయని, ఆ నీటి వాసనతో గ్రామస్థులు అనారోగ్యాల పాలవుతున్నారు అని, కాలువ సమీపంలో పురాతన దేవాలయాలు ఉన్నాయని అక్కడకు వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆ నీటిని కాలువలోకి రాకుండా చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాటాలని షాద్ నగర్ మునిసిపల్ కమిషనర్ కు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా కాలువ పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా ఆర్యమ్ ఎంటర్ప్రైజెస్ పేరుతో చిన్న కుటీర పరిశ్రమ ఏర్పాటు చేశారని దానిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.

**మురికి నీటిపై గ్రామస్తుల పోరాటం...**

గత రెండు సంవత్సరాల కాలం నుండి పలు మార్లు అధికారులకు, నాయకులకు మురికి నీటి కాలుపై మొరపెట్టుకుంటూ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఏ ఒక్కరూ కూడా పూర్తిస్థాయిలో స్పందించడం లేదని, తక్షణమే స్వచ్ఛమైన నాగులపల్లిని మురికి నీటి కాలువ ముప్పు నుండి రక్షించాలని గ్రామపంచాయతీ పాలకమండలి నాయకులు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో నాగులపల్లి గ్రామ సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి , ఉప సర్పంచ్ సుమన్ గౌడ్, వార్డు సభ్యులు స్వామి, కుమార్, బౌరయ్య, ఆవుల నరసింహారెడ్డి, కారోబార్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.







## రక్తంతో నాయకుడి చిత్రం

- కిషన్ నాయక్ చేతుల మీదుగా శంకర్ కు సన్మానం

జయభేరి, దేవరకొండ :

బీఆర్ఎస్ నాయకులు నేనావత్ కిషన్ నాయక్ పై తనకున్న అచంచలమైన అభిమానాన్ని ఒక అభిమాని వినూత్నంగా చాటుకున్నారు ఇటీవల కిషన్ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని, మాల్ పట్టణానికి చెందిన శంకర్ అనే అభిమాని తన రక్తంతో కిషన్ నాయక్ చిత్రపటాన్ని గీసి తన విలక్షణమైన ప్రేమను ప్రదర్శించిన మైనం. కిషన్ నాయక్ తన పుట్టినరోజున అందుబాటులో లేకపోవడంతో, శంకర్ ఈరోజు కిషన్ నాయక్ ని స్వయంగా కలిసి, తను రక్తంతో గీసిన ఆ అపూర్వ చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. ఈ అపురూప దృశ్యాన్ని చూసి కిషన్ నాయక్ భావోద్వేగానికి లోనయ్యారు. తనపై ఇంతటి ప్రేమను చూపిస్తున్న అభిమానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు కౌన్సెలర్ అంజి గౌడ్ , ముదిగొండ హరిదాస్, చిత్రం రమేష్ ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని శంకర్ ప్రతిభను, కిషన్ నాయక్ పట్ల ఆయనకున్న అభిమానాన్ని అభినందించారు.


## ప్రభుత్వ పెన్షనర్స్ భవన నిర్మాణ నిధికి రూ. 11,116లు అందజేత



జయభేరి, దేవరకొండ :

స్థానిక దేవరకొండ తెలంగాణ ప్రభుత్వం రిటైర్డ్ సేవాసదనం నిర్మాణ నిధికి ఈ రోజు జరిగిన సమావేశంలో శ్రీమతి N P సువర్ణ రిటైర్డ్ టీచర్ రూ. 11,116లు ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇజాక్ గారలకు అందజేసినారు. తన భర్త కీ. శే. K విక్టర్ బాబు జ్ఞాపకార్థం 5 కుర్చీలు వారి కుమారులు అందజేసినారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మా దేవరకొండ పెన్షనర్స్ సంఘం బాధ్యుల సేవలు మరువలేము అన్నారు. కార్యవర్గం సభ్యులు ముసిని వీరయ్య, మౌలానా మాట్లాడుతూ భవన నిర్మాణమునకు దాతల ఆర్థిక సహకారం వెలకట్టలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో దాత కుమారులు, మనమడు, మనమరాలు,కోశాధికారి పంగునూరు లింగయ్య, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య,ఆడిటర్ సల్వాది పెద్దులు, అప్పం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



జయభేరి, చింతపల్లి :

చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన రాజమోని జ్యోతి వేణు గార్ల కుమార్తెలు నిహారిక,శ్రీజిత కుమారుడు అఖిలేష్ యాదవ్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ఉలుపాల శేఖర్ రెడ్డి,ధేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్,మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు సోనగంటి గోవర్ధనాచారి, జూలూరు శ్రీధర్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్,ఉలుపాల పురుషోత్తం రెడ్డి,బెక్కం లక్ష్మినారాయణ,తిరుమణి పాపయ్య,కాయితి బచ్చిరెడ్డి,రాజమోని రాంబాబు,శివర్ల పర్వతాలు,దాసరి ముత్తయ్య,మర్రు సురెందర్,మాదగోని కృష్ణ గౌడ్, బొడ్డు యాదగిరి,వీరమల్ల జగదీష్,వీరమల్ల వెంకటయ్య,మొరుపోజు రాజు,మెరిక శంకరయ్య,శివర్ల నర్సింహా,ముద్దం వెంకటయ్య,మర్ల రాములు,మెండె మల్లయ్య,మునగాల అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వారోత్సవాలు



జయభేరి, దేవరకొండ :

స్థానిక మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) దేవరకొండలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు (ఎడ్యుకేషన్ వీక్) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడు రోజుల ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఏడు రోజుల ప్రణాళికలో మొదటి రోజు ప్రారంభోత్సవంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎడ్యుకేషనల్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని, కళాశాల అభివృద్ధి కొరకు నా వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం కళాశాల బ్రోచర్ ను ఆవిష్కరించడం జరిగింది.

1117 వరకు విద్యా వారోత్సవాలు

విద్యా వారోత్సవాలకు సంబంధించిన డే వైస్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాలు కార్యక్రమం ప్రణాళికబద్ధంగా నిర్వహిస్తామని కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా ప్రతి ఒక్క సిబ్బంది ఎంతగానో కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి, ఐక్యు.ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ కె.పృధు, తదితర అధ్యాపకులు అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

# ఆ సీన్స్ ట్రిమ్ చేయండి ప్లీజ్?



చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఉపయోగం ఏముంటుంది?.. పాపం.. ఈ విషయం బాలీవుడ్ నటి కియారా అద్వానీకి అర్థం కావడంలేదు. జరగాల్సిన నష్టం జరిగిపోయాక.. సరిదిద్దుకునేందుకు ప్రయత్నించడం నిష్ప్రయోజనం. ఇంతకీ చేతులు కాలేంత పని కియారా ఏం చేసింది? అనే వివరాల్లోకెళ్తే.. 'కేజీఎఫ్'ఫేం యష్ నటిస్తున్న పానిండియా యాక్షన్ థ్రిల్లర్ 'టాక్సిక్'లో కియారా అద్వానీ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. తన కెరీర్‌లో ఇప్పటివరకూ గ్లామరస్, రొమాంటిక్, కమర్షియల్ రోల్స్ ఎన్నో చేసింది కియారా. అయితే.. 'టాక్సిక్'లో మాత్రం మరింత బోల్డ్‌గా, ఇంటెన్స్ పాత్రను ఆమె పోషించింది. ఇందులో శృతి మించిన బోల్డ్ సీన్స్‌లో కూడా కియారా నటించినట్టు వినికిడి. ఆ సీన్స్ పూర్తిగా ఆమె అనుమతితోనే దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించినా, ఫైనల్ అవుట్‌పుట్ చూసుకున్నాక, కియారా షాక్‌కి గురైందట. దాంతో ఆ బోల్డ్ సీన్స్‌ను ట్రిమ్ చేయాలంటూ దర్శకురాలిని కోరిందట. అయితే.. దర్శక,నిర్మాతలు అందుకు నిరాకరించినట్టు తెలిసింది. మరోవైపు.. ఇది కేవలం గాసిప్ మాత్రమేనని, సినిమాకు హైప్ తెచ్చేందుకే ఇలాంటి గాలివార్తలు సృష్టిస్తున్నారంటూ కూడా కథనాలు వెలువడుతున్నాయి. అసలు నిజమేంటో సినిమా విడుదలైతే కానీ తెలీదు. త్వరలోనే సినిమా విడుదల కానున్నది.




# రాముడికి ఇచ్చిన మాట కోసం!

పానిండియా బ్లాక్‌బస్టర్ 'హనుమాన్'కి సీక్వెల్‌గా వస్తున్న మైథలాజికల్ అడ్వెంచర్ 'జై హనుమాన్'. సప్త చిరంజీవుల మేళవింపుతో కూడిన కథాంశంతో హాలీవుడ్ 'అవెంజర్స్'ని తలపించేలా దర్శకుడు ప్రశాంత్‌వర్మ తెరకెక్కిస్తున్న ఈ వెండితెర అద్భుతానికి కథానాయకుడు 'కాంతార'ఫేం రిషబ్‌శెట్టి. ఇందులో ఆయన వీరాంజనేయుడిగా కనిపించబోతున్నారు. రానా దగ్గుబాటి కీలక పాత్ర పోషించనున్నారు. ఆ పాత్ర వివరాలను చిత్రబృందం గోప్యంగా ఉంచింది. ఇక శుక్రచార్యుడిగా అక్షయ్‌ఖన్నా.. ఇలా వివిధ పాత్రల్లో దేశంలోని పేరెన్నికగన్న తారలంతా ఈ సినిమాలో కనిపించబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా ఒక షెడ్యూల్‌ని పూర్తిచేసుకున్నది. మలి షెడ్యూల్ బుధవారం నుంచి మొదలైంది. రిషబ్‌శెట్టి, రానా, అక్షయ్‌ఖన్నాలపై కీలక సన్నివేశాలను దర్శకుడు ప్రశాంత్‌వర్మ తెరకెక్కిస్తున్నారు. రాముడికిచ్చిన మాట కోసం హనుమంతుడు చేసిన యుద్ధమే ఈ సినిమా అని ఇన్‌సైడ్ టాక్. సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్న ఈచిత్రానికి సంగీతం: గౌర హరి.

# అల్లెల్లే.. అల్లెల్లే.. కలిసే ఎదలే..



సూపర్‌స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. డా. మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. రషా తడాని కథానాయిక. అజయ్ భూపతి దర్శకుడు. అగ్ర నిర్మాత సి.అశ్వనీదత్ సమర్పణలో పి.కిరణ్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ తుది దశకు చేరుకున్నది. ప్రచారంలో భాగంగా ఈ సినిమాలోని తొలి పాటను విడుదల చేశారు. అగ్ర హీరో నాని పాట ను ఆవిష్కరించి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. 'అల్లెల్లే.. అల్లెల్లే.. అదిరే కలలే.. అల్లెల్లే.. అల్లెల్లే.. కలిసే ఎదలే..' అంటూ సాగే ఈ పాటను శ్రీమణి రాయగా, జీవీ ప్రకాశ్‌కుమార్ స్వరపరచి, హరిప్రియతో కలిసి ఆలపించారు. మెలోడియస్‌గా మొదలై, ఉత్సాహవంతంగా ఈ ట్రాక్ సాగింది. ప్రేమలోని భావోద్వేగాలను ఆవిష్కరిస్తూ సాగిన ఈ పాటకు జయకృష్ణ, రషా కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజువల్స్ కూడా అందంగా ఉన్నాయి. త్వరలో విడుదల కానున్న ఈ చిత్రానికి కెమెరా: జయకృష్ణ ఐఎస్‌సీ, నిర్మాణం: చందమామ కథలు.

# పెద్ది' మూవీ ట్రైలర్ మే 18న రిలీజ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ రూరల్ యాక్షన్‌స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది'. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ప్రమోషన్స్ తో ఇప్పటికే స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. ఆకట్టుకునే ఫస్ట్ లుక్ పోస్టర్ల, రెండు చార్ట్ బస్టర్ పాటలు, రెండు డిఫరెంట్ గ్లింప్స్ .. ప్రతి అప్‌డేట్‌కు అద్భుతమైన స్పందన లభించింది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మించిన 'పెద్ది', జూన్ 4న పాన్‌ఇండియా స్థాయిలో భారీగా విడుదల కానుంది. ఓవర్సీస్ ప్రీమియర్లు జూన్ 3న జరగనున్నాయి. రిలీజ్ కౌంట్‌డౌన్ ప్రారంభమవుతున్న తరుణంలో చిత్ర నిర్మాతలు ఒక కీలక అప్డేట్ ఇచ్చారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న విడుదల చేయనున్నారు. ఇప్పటివరకు రామ్ చరణ్ పాత్రలోని రెండు షేడ్స్ చూపించిన టీమ్, ట్రైలర్‌లో సినిమా అసలు కథ, ప్రధాన పాత్రలను రివీల్ చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో ట్రైలర్‌పై అంచనాలు మరింత పెరిగిపోయాయి. అంచనాలను మరింత పెంచుతూ విడుదలైన కొత్త పోస్టర్‌లో రామ్ చరణ్ పూర్తి స్థాయి 1960ల గ్రామీణ యువకుడి లుక్‌లో రైల్వే ట్రాక్‌పై నడుస్తూ కనిపిస్తున్నారు. విజువల్స్‌లోని ప్రతి చిన్న డీటైలింగ్ ఆ కాలాన్ని ఎంత సహజంగా, క్రియేటివ్‌గా రీక్రియేట్ చేశారో ఈ పోస్టర్ స్పష్టంగా చూపిస్తోంది. ఈ కొత్త గెటప్‌లో రామ్ చరణ్ అద్భుతంగా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా, ఓవర్సీస్ మార్కెట్‌లో 'పెద్ది' సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్ అసాధారణ వేగంతో సాగుతూ కొత్త రికార్డుల దిశగా దూసుకెళ్తున్నాయి. ఇంటర్నేషనల్ రిలీజ్ ను ప్రత్యంగిర సినిమాస్ నిర్వహిస్తోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ పూర్తి స్థాయిలో రగ్గడ్ మేకోవర్‌తో కనిపించనున్నారు. కథలో విభిన్న టైమ్‌లైన్స్ ఉండటంతో ఆయన పాత్రకు డిఫరెంట్ వేరియేషన్స్ ఉంటాయని ఇప్పటికే విడుదలైన గ్లింప్సెస్ స్పష్టం చేశాయి. జాన్వీ కపూర్, శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ వంటి బలమైన తారాగణం ఈ చిత్రంలో నటిస్తున్నారు. టెక్నికల్ గా 'పెద్ది' భారీ స్థాయిలో రూపొందుతోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టగా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. తారాగణం: మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్, శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ.



# ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్

'హనుమాన్' హీరోయిన్ అమృతా అయ్యర్. విజయ్ బిగిల్ సినిమాతో పాపులర్ అయిన అమృతా రామ్ పోతినేని రెడ్ సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 30 రోజుల్లో ప్రేమించడం ఎలా? అర్జున ఫాల్గుణ, కాఫీ విత్ కాదల్, హనుమాన్ సినిమాలతో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ఈ బ్యూటీకి అందం, అభినయం పుష్కలంగా ఉన్నాయి. అయినా ఎందుకో ఈ ముద్దుగుమ్మకు సరైన అవకాశాలు రావడం లేదని తెలుస్తోంది. చివరిగా 2024లోనే రిలీజైన అల్లరి నరేష్ సినిమా బచ్చలమల్లి హీరోయిన్‌గా నటించింది అమృతా. ఆ తర్వాత మళ్లీ తెలుగు తెరపై కనిపించలేదు. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఈ హీరోయిన్ యాక్టివ్‌గా ఉంటుంది. తన గ్లామరస్ ఫొటోస్ అండ్ వీడియోస్ షేర్ చేస్తుంది. తెలుగుతో పాటు తమిళ్ భాషల్లో క్రేజీ హీరోయిన్‌గా ఎదిగింది. రెండేళ్ల క్రితం ఈ బ్యూటీ నటించిన ఒక తెలుగు సినిమా ఏకంగా 300 కోట్లు కలెక్ట్ చేసింది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**